@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శనివారం 23, మార్చి 2024 || పేజీలు: 04




# టార్గెట్ 14

## 14 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రణాళిక

## త్వరలో పార్లమెంట్, అసెంబ్లీ, బూత్ స్థాయిలో కమిటీలు..

## స్థానిక నేతలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. దీనికోసం మూడంచెల్లో సమన్వయం చేసుకునే విధంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనుంది. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల వారీగా, పోలింగ్ బూత్‌స్థాయిలో ఈ కమిటీలను నియమించి, సమన్వయంతో ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం అందుబాటులో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్య నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, బాధ్యతలు పంచుకోవడంతో పాటు కార్యకర్తలకు వెన్నంటి నిలవాలని సూచించారు. గత ఎన్నికల్లో విజయతీరాన్ని చేర్చిన మల్కాజిగిరి మోడల్‌ను రాష్ట్రమంతటా అనుసరించాలని నిర్దేశించారు. లోక్‌సభ ఎన్నికల్లో మూడు స్థాయిల్లో నియమించనున్న మిగతా 2లో..

# ఢిల్లీ మద్యం స్కాంలో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలే

## సుమారు రూ.600కోట్ల వరకు చేతులు మారాయి..



**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి22:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ మిగతా 2లో..




# ఆరుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

- కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ముగ్గురు, ఒక సీపీఐ ఎమ్మెల్యేకు జారీ
- వారి ఎన్నికను సవాల్ చేస్తూ.. మూడు బెంచ్‌ల వద్ద ఏడు పిటిషన్ల విచారణ
- కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశం.. వచ్చే నెలలో వేర్వేరుగా విచారణ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

శాసనసభ్యులుగా ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పలు పిటిషన్లకు సంబంధించి కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన మిగతా 2లో..

# మరో ఇద్దరికి బీఆర్ఎస్ గ్రీన్‌సిగ్నల్

- నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్‌కుమార్..
- మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి
- ఇప్పటివరకు మొత్తం 13 మంది ఖరారు



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ ప్రకటించింది. మెదక్ నుంచి ఎమ్మెల్సీ పరిపాటి వెంకట్రామిరెడ్డికి, నాగర్‌కర్నూల్ నుంచి ఇటీవలే బీఎస్పీ నుంచి చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ అధినేత కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మొత్తంగా బీఆర్ఎస్ 13మంది అభ్యర్థులను ఖరారు చేసినట్టయింది. మరో 4సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా 2లో..

# ఎమ్మెల్సీకవితకు దక్కని ఊరట

- బెయిల్ కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలన్న సుప్రీంకోర్టు
- బెయిల్ పిటిషన్ త్వరితంగా విచారించాలని సూచన
- రాజకీయనేత ప్రమేయం కాబట్టి చట్టబద్ధ పరిష్కారాలు దాటవేయలేమన్న ధర్మాసనం
- నేటితో ముగియనున్న కస్టడీ

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి22:**

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఈడీ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. తన అరెస్టు అక్రమమంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు బెయిల్ కోసం కింది కోర్టుకు వెళ్లాలని సూచించింది. కేసులో రాజకీయ నేత ప్రమేయం ఉన్న కారణంగా చట్టబద్ధమైన పరిష్కారాలు దాటవేయలేమని వ్యాఖ్యానించింది. మిగతా 2లో..


నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక

వివరాలు 02లో..

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596




# మత్తుకు అలవాటు చేసి.. రేవ్ పార్టీలకు!

### ఎలక్షన్ ఎఫెక్ట్..

# పరీక్షల తేదీల్లో మార్పు

- మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా..
- మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు
- జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ ఎంసెట్ పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్ పోన్ చేసింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13న జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్
శనివారం 23, మార్చి 2024

# టార్గెట్ 14..

(మొదటి పేజీ తరువాయి..)

కమిటీలను ఒకట్రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్టు గాంధీభవన్ వర్గాలు వెల్లడించారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో ఏఐసీసీ పరిశీల కులతో పాటు ఆ నియోజకవర్గంలోని ముఖ్యనేత లు సభ్యులుగా ఉంటారు. ఆ సెగ్మెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో ఎమ్మెల్యే, లేదంటే నియోజకవర్గ ఇన్‌చార్జ్, మండలాల వారీగా ముఖ్యనేతలు ఉంటారు. ఇక, పోలింగ్‌బూత్ స్థాయిలో నియమించే కమిటీల్లో ప్రతి బూత్ నుంచి ఐదుగురు చురుకైన కార్యకర్తలకు అవకాశం కల్పిస్తారు. ఈ కమిటీ సభ్యులకే ఓట్లు వేయించే బాధ్యత కూడా అప్పగిస్తారు. ప్రతి బూత్‌లో వచ్చే ఓట్లను బూత్ కమిటీ సభ్యుల పనితీరుకు ప్రాతిపదికగా తీసుకొని త్వర లో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికి ప్రాధాన్యం ఇస్తారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక పర్య వేక్షణ బాధ్యతలను ఈ ఇందిరమ్మ కమిటీలకే అప్ప గిస్తారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బూత్‌స్థాయిలో నియమించే ఐదుగురు సభ్యుల పనితీరు కీలకం కానుంది.

**సన్నాహక సమావేశాలు...:** లోక్‌సభ ఎన్నికలకు సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సమావేశాలు వచ్చే వారంలో ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో ఆయా పార్ల మెంట్ నియోజక వర్గాలకు ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రులతోపాటు అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొంటారు. ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ స్థాయిలో అనుసరించాల్సిన ఎన్నికల వ్యూ హం నిర్ణయిస్తారు.

## మరో ఇద్దరికి బీఆర్ఎస్ గ్రీన్‌సిగ్నల్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామి రెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విబేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్ కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. ఒంటేరు స్థానంలో వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జీ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు. ఇప్పటి వరకూ అభ్యర్థుల జాబితా ఇలావుంది. చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ : డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ : ఆత్రం సక్కు, జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం : నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ : మాలోత్ కవిత, మెదక్ : వెంకట్రామిరెడ్డి నాగర్ కర్నూలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. నల్లగొండ,భువనగిరి,సికింద్రాబాద్, హైదరాబాద్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

## డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం

- 9కోట్ల విలువైన నిషేధిత మెపీడ్రిన్ డ్రగ్స్ స్వాధీనం
- సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువు చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపీడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడించారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి..)

దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజీవ్రాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజీవ్రాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజీవ్రాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగిం చిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజీవ్రాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజీవ్రాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజీవ్రాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజీవ్రాల్ డబ్బు డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ధి చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజీవ్రాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజీవ్రాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజీవ్రాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజీవ్రాల్ కింగ్‌పిన్. దిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు. అవి నాలుగు హవాలా మార్గాల నుంచి వచ్చాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. అయితే ఇడి వాదనలను కేజ్రీవాల్ అడ్వకేట్ మను సింఘ్వి తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేని కేసులో అరెస్ట్ చేశారని అన్నారు. ఆధారాలు ఉంటే కస్టడీ ఎందుకని ప్రశ్నించారు.

## దేశసేవకే నా జీవితం అంకితం

### కోర్టుకు వెళుతూ కేజ్రీవాల్ వ్యాఖ్య..

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మార్చి22:**

ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజీవ్రాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో దిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజీవ్రాల్‌పై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని పిటిషనర్ కోరారు. కేజీవ్రాల్ ఓ వ్యక్తి కాదు.. సిద్ధాంతమని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పేర్కొన్నారు. ఆప్ శ్రేణులు ఆయన వెంటే ఉన్నాయని చెప్పారు. అరెస్టు నేపథ్యంలో ఆయన శుక్రవారం దిల్లీలోని కేజీవ్రాల్ నివాసానికి చేరుకుని మాట్లాడారు. అంతకుముందు ఆప్ నేతలు రోడెక్కారు. భాజపా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలు చేపట్టిన మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. సీఎం కుటుంబసభ్యులను గృహ నిర్బంధంలో ఉంచినట్లు దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు.

**అరెస్ట్‌పై సుప్రీంలో కేజ్రీవాల్ కేసు ఉపసంహరణ**

దిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలును ఉపసంహరించుకున్నారు. మనీలాండరింగ్ విచారణకు సంబంధించి కేజీవ్రాల్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ప్రత్యేక సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ఈ విచారణ.. ట్రయల్ కోర్టులో రిమాండ్ ప్రొసీడింగ్స్‌తో క్లాష్ అవుతుందని సీఎం తరపు న్యాయవాదులు అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. అందువల్ల పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. మరోవైపు కేజీవ్రాల్ కుటుంబాన్ని గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. సీఎం కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. వారిని గృహనిర్బంధంలో ఉంచారని, ఏ చట్టం ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాలని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. గతంలోనూ రాజకీయాలలో అరెస్టులు జరిగాయని.. కానీ ఇలా ఎన్నడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'సిట్టింగ్ సీఎంను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ఇదే తొలిసారి. జార్ఖండ్ ముఖ్యమంత్రి కూడా అరెస్టుకు ముందే రాజీనామా చేశారు. దేశ చరిత్రలో లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత సీఎం అరెస్టు అవడం ఇదే తొలిసారి. జాతీయ పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేశారు. అరవింద్ కేజీవ్రాల్ అరెస్టు బీజేపీ రాజకీయ కుట్ర. జెడ్‌ప్లస్ కేటగిరీ ఉన్న కేజీవ్రాల్‌కు భద్రత గురించి ఆందోళన చెందుతున్నాం.'

**అరెస్ట్‌తో ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దు..**

దిల్లీ మద్యం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ అరెస్టు కావడంతో దేశ రాజధానిలో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం దిల్లీ అసెంబ్లీ విడుదల చేసిన బులెటిన్‌లో సభను రద్దు చేయాలని స్పీకర్ ఆదేశించారు. మార్చి 27న ఉదయం 11 గంటలకు సభ తదుపరి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. సీఎం అరెస్ట్ కారణంగా దిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దయ్యాయి. మార్చి 16న దిల్లీ అసెంబ్లీలో మందుల కొరత, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లలో వైద్య పరీక్షలు చేయకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానం చేశారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని మార్చి 22న జరిగే తదుపరి సమావేశంలో నివేదికను సమర్పించాలని ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్‌ను సభ ఆదేశించింది.

## మత్తుకు అలవాటు చేసి.. రేవ్ పార్టీలకు!

- నిరుపేద విద్యార్థినులే లక్ష్యంగా జగిత్యాలలో దందా..
- గంజాయికి బానిసైన ఓ బాలిక వింత ప్రవర్తన
- తనలాగే 10మంది బాలికలు మత్తుకు అలవాటు పడ్డారని బాధితురాలి వెల్లడి
- రంగంలోకి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో

**నేటి ఫోకస్ న్యూస్, జగిత్యాల, మార్చి 22:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద బాలికలను, వసతి గృహాల్లోని విద్యార్థినులకు గంజాయి అలవాటు చేసి, వారిని రేవ్ పార్టీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న దందా జగిత్యాల జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. జగిత్యాల పట్టణంలో ఓ బాలిక గంజాయి మత్తుకు బానిసై వింతగా ప్రవర్తిస్తుండంతో ముఠా నిర్వాకం బయటపడింది. బాధిత బాలిక తరహాలోనే మరో 10 మంది విద్యార్థినులను ఈ ముఠా మత్తుకు బానిస చేసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో ఉన్న పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని రెండు నెలల క్రితం వింతగా ప్రవర్తిస్తూ అస్వస్తతకు గురైంది. సెల్‌ఫోన్ వినియోగానికి బానిస కావడంతోనే బాలిక అలా ప్రవర్తిస్తుందేమోనని భావించిన తల్లిదండ్రులు ఆమెను ఓ వైద్యుడి వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించారు. బాలిక ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో తమ బాలిక పట్ల జరగరానిదేదో జరిగి ఉంటుందన్న అనుమానంతో ఒక పార్టీ శాఖ జిల్లా అధ్యక్షుడితో కలిసి గత నెల 15న చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఫిర్యాదు చేశారు. అప్పటి జగిత్యాల సీఐ, బాధిత బాలికకు ప్రకృతి ఎన్జీవో ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆఫీసర్లు బాధితురాలి నుంచి వివరాలు ఆరా తీశారు. ఆమె వెల్లడించిన సమాచారం ఆధారంగా మరో 10 మంది బాలికలు కూడా గంజాయికి అలవాటు పడినట్లు గుర్తించారు. వీరికి తొలుత గంజాయి, ఆ తర్వాత డ్రగ్స్‌కు అలవాటు చేసినట్లు సమాచారం.

మత్తుకు అలవాటు పడిన బాలికలను ఓ ముఠా హైదరాబాద్‌లోని రేవ్ పార్టీలకు తీసుకెళ్లిందని, ఇందుకు ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారని తెలుసుకొని షాక్ అయ్యారు. పాఠశాలలో ప్రత్యేక తరగతులు ఉన్నాయని చెప్పి బాలికలు జగిత్యాల నుంచి హైదరాబాద్‌లోని రేవ్ పార్టీలకు వెళ్లినట్లు గుర్తించారు. బాలికలు ఓ రోజు రాత్రి పూట చెప్పాపెట్టకుండా ఇంట్లోంచి వెళ్లిపోయి రెండ్రోజుల తర్వాత తిరిగిరావడం.. పిల్లల ప్రవర్తనల్లో మార్పు రావడాన్ని తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తల్లిదండ్రుల్లో కొందరు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఈ ఘటనపై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సైతం లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. బాలికలను మత్తులోకి దించడానికి ఎలాంటి డ్రగ్స్ వినియోగిస్తున్నారు? అవి ఎక్కడి నుంచి సప్లయ్ అవుతున్నాయి? ఇప్పటివరకు ఎంత మంది ఈ ఉచ్చులో చిక్కుకున్నారు? బాలికలను రేవ్ పార్టీలకు తరలిస్తోంది ఎవరు? సదరు పాఠశాల ఉపాధ్యాయులు ఎందుకు గమనించలేదు? గతంలో పోలీస్ స్టేషన్‌లో ఎవరైనా ఫిర్యాదు చేశారా? అయితే ఎంత వరకు విచారణ కొనసాగింది.? శిశు సంరక్షణ అధికారుల విచారణలో తేలిన అంశాలు ఏమిటి? తదితర వివరాలను పోలీసు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రందించగా ఘటనపై లోతుగా విచారణ చేపడుతున్నామని తెలిపారు. జిల్లా బాలికల సంక్షరణ అధికారి హరీశ్ మాట్లాడుతూ సదరు బాలికకు మానసిక సమస్య ఉందన్న అనుమానంతో స్వధార్ హోమ్‌కు తరలించామని స్పష్టం చేశారు. అక్కడే తల్లిదండ్రుల సమక్షంలో పలు దఫాలుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఈ దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## ఆరుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

ముగ్గురు, ఒక సీపీఐ ఎమ్మెల్యేకు హైకోర్టు శుక్రవారం వేర్వేరుగా నోటీసులు జారీ చేసింది. వారంతా వచ్చే నెలలోగా స్పందించి కౌంటర్ దాఖలు చేయాలని పేర్కొంది. తదుపరి విచారణను వచ్చేనెల (ఏప్రిల్ 16, 18, 19 తేదీలకు) వాయిదా వేసింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ (బీఆర్ఎస్), జూబ్లీహిల్స్ నుంచి మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్), ఆసిఫాబాద్ నుంచి కోవ లక్ష్మి (బీఆర్ఎస్), మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (కాంగ్రెస్), దేవరకద్ర నుంచి జి.మధుసూదన్‌రెడ్డి (కాంగ్రెస్), కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు(సీపీఐ) విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఓడిన ప్రత్యర్థులు కొందరు వీరి ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వారు ఎన్నికల అఫిడవిట్లలో తప్పుడు సమాచారం ఇచ్చారని, సరైన సమాచారం ఇవ్వలేదని వాటిలో పేర్కొన్నారు. ఆ ఎమ్మెల్యేల ఎన్నికను కొట్టివేయాలని కోరారు. ఈ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ సూరేపల్లి నందా తదితరులతో కూడిన వేర్వేరు ధర్మాసనాలు శుక్రవారం విచారణ చేపట్టారు. ప్రతివాదులకు నోటీసులు జారీచేశాయి.

## ఎలక్షన్ ఎఫెక్ట్.. పరీక్షల తేదీల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి..)

తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించనున్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.

## ఎమ్మెల్సీ కవితకు దక్కని ఊరట

(మొదటి పేజీ తరువాయి..)

పిటిషన్‌లో లేవనెత్తిన రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలు మాత్రమే విచారిస్తామని స్పష్టం చేసింది. కవిత పిటిషన్ శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం ముందుకొచ్చింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు ప్రారంభిస్తూ.. హైకోర్టుకు వెళ్లాలని సూచించొద్దని, అనుకూలమైనా, ప్రతికూలమైనా సుప్రీంకోర్టు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏం జరుగుతోందో గమనించాలని, కవితకు వ్యతిరేకంగా ఒక్క ఆధారం కూడా లేదని, ఒక అప్రూవర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ కారణంగా అరెస్టు చేశారని, ఇలా చేయడం కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకమని చెప్పారు. అయితే, బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు. దీంతో, హేమంత్ సోరెన్ కేసులో ట్రయల్ కోర్టులో ఏమైందో చూశామని, ఇది జరిగే పని కాదని సిబల్ పేర్కొన్నారు. రాజకీయ వ్యక్తి ప్రమేయం ఉన్నందున చట్టబద్ధమైన పరిష్కారాలు దాటవేయలేమని ్యబెంచ్ అభిప్రాయపడిందని జస్టిస్ సంజీవ్‌ఖన్నా తెలిపారు. ఒకసారి సాక్షిగా, మరోసారి నిందితురాలిగా కవితకు సమన్లు జారీ చేశారని సిబల్ చెప్పగా, అయినప్పటికీ ఆర్టికల్ 32 ప్రకారం బెయిల్ ఇవ్వలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనకు సంబంధించిన అంశాలు లేవనెత్తిన కారణంగా ఇప్పటికే విచారణలో ఉన్న విజయ్ మదన్‌లాల్ కేసుకు జత చేస్తామని పేర్కొంది. దీనిపై ఈడీకి నోటీసులు జారీ చేస్తూ ఆరు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది.

# ఖమ్మం పార్లమెంట్ సీటుపై ఎటూ తేల్చుకోలేకపోతున్న పార్టీలు

- కాంగ్రెస్, బిజెపిల్లో ఎటూ తేలని అభ్యర్థుల వ్యవహారం
- నామా బిజెపిలోకి జంప్ అవుతారని ప్రచారం





**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-మార్చి22:**

ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, బిజెపిలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే బిఆర్ఎస్ ఆ పార్టీ నేత నామా నాగేశ్వర రావును మరోమారు తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇక్కడి నుంచి పోటీపడిన ప్రధాన పోటీదారు రేణుకాచౌదరి రాజ్యసబకు ఎంపిక కావడంతో సమస్య కొంత తీరింది. అయినా అక్కడ కాంగ్రెస్‌కు గట్టి అభ్యర్థులు కానరావడం లేదు. బిజెపి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎవరు వస్తారా అని బిజెపి ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో బీజేపీలో ఖమ్మం ఎంపీ టికెట్ హీట్ పెంచుతోంది. టికెట్ హామీతోనే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన జలగం వెంకట్రావు కాషాయ కండువా కప్పుకున్నారు. దీంతో ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. కానీ చివరి నిమిషంలో ఖమ్మం టికెట్‌ను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. అయితే ఖమ్మం బీజేపీ టికెట్ తనదేనని జలగం వెంకట్రావు చెబుతున్నారు. ఖమ్మం టికెట్‌పై పార్టీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఖమ్మం, వరంగల్ బీజేపీ అభ్యర్థులపై బిజెపి స్పష్ట ఇవ్వాల్సి ఉంది. వరంగల్, ఖమ్మం స్థానాలను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. వరంగల్ బీజేపీ టికెట్ ఆరూరి రమేష్‌కు దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఖమ్మం స్థానంపై తర్జన భర్జనలో కమలం పార్టీ ఉంది. మరోవైపు ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు బీజేపీలో చేరతారని తాజాగా ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు ఖమ్మం టిక్కెట్ ఆశించి.. బీఆర్ఎస్ నేత జలగం వెంకట్రావు బీజేపీ లో చేరారు. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న విశ్వాసం ఉందన్నారు. ఎంపీ సీటు కోసం పలువురు బీజేపీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ పార్టీ జాతీయ నేతలను కలిసి పోటీచేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ టికెట్ రేసులో పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటు ఆశిస్తున్నవారిలో ఈవీ రమేష్, వాసుదేవరావు, రంగాకిరణ్, గల్లా సత్యనారాయణ ఉన్నారు. మరోవైపు దక్షిణ తెలంగాణపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. నల్లగొండ, ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాలని బీజేపీ నిర్ణయించింది. మరోవైపు నామా బీజేపీలో చేరితే.. బీఆర్ఎస్ తరుపున పువ్వాడ అజయ్‌ను ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న మూడు కుటుంబాలు కూడా ఖమ్మం జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యాన్ని కలిగి ఉన్నాయి. మొత్తానికి ఖమ్మం జిల్లా లో ఈసారి లోక్‌సభ ఎన్నిక మాత్రం రాష్ట్రంలోనే హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్, బిజెపిల అభ్యర్థులు ఎవరన్నది ఇప్పుడు చర్చగా మారింది.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం

## వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా.. వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. గత ఏడాది మార్చి చివర్లో 13 వేల 688 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను అధిగమించింది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకు మించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం 14 వేల మెగావాట్లు దాటే అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# టిడిపి మూడో జాబితా విడుదల

- దేవినేని ఉమ, ఆలపాటిలకు దక్కని టిక్కెట్లు
- 13 ఎంపి సీట్లు, 11 ఎమ్మెల్యే టిక్కెట్లు ఖరారు

**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-మార్చి22:**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థుల మూడో జాబితాను విడుదల చేసింది. 13 మంది ఎంపీ అభ్యర్థులు, 11 మంది అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇందులో సీనియర్లకు టిక్కెట్లు మాత్రం దక్కలేదు. దేవినేని ఉమ, ఆలపాట ఇరాజా లాంటి వారికి టిక్కెట్లు దక్కక పోవడంతో వారి అనుచరులు ఆందోళనకు దిగారు. ఆలపాటి పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు.

**అసెంబ్లీ అభ్యర్థులు వీరే..**

1. పలాస-గౌతు శిరీష
2. పాతపట్నం-మామిడి గోవింద్ రావు
3. శ్రీకాకుళం-గొండు శంకర్
4. శృంగవరపుకోట-కోళ్ల లలితా కుమారి
5. కాకినాడ సిటీ-వనమాడి వెంకటేశ్వరరావు
6. అమలాపురం(ఎస్సీ)-అయితాబత్తుల ఆనందరావు
7. పెనమలూరు-బోడె ప్రసాద్
8. మైలవరం-వసంత వెంకట కృష్ణ ప్రసాద్
9. నరసరావుపేట-డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు
10. చీరాల-మద్దులూరి మాలకొండయ్య యాదవ్
11. సర్వేపల్లి-సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**పార్లమెంట్ అభ్యర్థులు..**

1. శ్రీకాకుళం-కింజారపు రామ్మోహన్ నాయుడు
2. విశాఖపట్నం-మాత్కుమిల్లి భరత్
3. అమలాపురం-గంటి హరీష్ మాధుర్
4. ఏలూరు-పుట్టా మహేష్ యాదవ్
5. విజయవాడ-కేశినేని శివనాథ్ (చిన్ని)
6. గుంటూరు-పెమ్మసాని చంద్రశేఖర్
7. నరసరావుపేట-లావు శ్రీ కృష్ణ దేవరాయలు
8. బాపట్ల-టి.కృష్ణ ప్రసాద్
9. నెల్లూరు-వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
10. చిత్తూరు-దగ్గుమళ్ల ప్రసాద్ రావు
11. కర్నూలు-బస్తిపాటి నాగరాజు(పంచలింగాల)
12. నంద్యాల-బైరెడ్డి శబరి
13. హిందూపూర్-బీకే.పార్థసారధి.

# పోర్టుల ప్రైవేటీకరణతోనే డ్రగ్స్ సరఫరా

- గతంలో గుజరాత్‌లోనూ ఇటాంటి ఘటనే..
- వైసిపి నేతల హస్తం ఉన్నట్లు అనుమానం
- కఠిన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ డిమాండ్

**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-మార్చి22:**

విశాఖపట్నం పోర్టులో డ్రగ్స్ పట్టుపడటంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా స్పందించారు. పోర్టులు ప్రైవేటుపరం చేయటమే మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు కారణమని ఆరోపించారు. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో విజయవాడ చిరునామాతో వేల కోట్ల విలువైన హెరాయిన్ దొరకటం గమనార్హమన్నారు. డ్రగ్స్ రాకెట్ వెనుక అధికార వైసీపీ నేతలు, పలువురు అధికారుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయని తెలిపారు. ఏపీలో గంజాయి హవా తీవ్రంగా కనిపిస్తోందన్నారు. ఏపీలో గంజాయి, డ్రగ్స్ కలకలం యువత భవితకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. డ్రగ్స్ సరఫరాపై సమగ్ర విచారణ జరిపి, దోషులెంతటివారైనా కఠినంగా శిక్షించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ పట్టివేతపై సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్ల విలువైన డ్రగ్స్ విశాఖ పోర్టులో పట్టుబడటం ఆందోళనకరమన్నారు. కాగా.. విశాఖ కేంద్రంగా డ్రగ్స్ రవాణా తీవ్ర కలకలం రేపింది. లాసన్స్‌బే కాలనీలో గల సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ బ్రెజిల్ నుంచి 'డ్రై ఈస్ట్' పేరుతో ఒక కంటెయినర్ తెప్పించుకోగా అందులో కొకైన్ ఉందని నిర్ధారణ అయ్యింది. బ్రెజిల్ నుంచి విశాఖపట్నం వస్తున్న కంటెయినర్‌లో 25వేల కిలోల ఈస్ట్‌తో పాటు డ్రగ్స్ వస్తున్నాయని ఇంటర్‌పోల్ నుంచి ఈ నెల 18న సీబీఐకి సమాచారం వచ్చింది. అప్పటికి రెండు రోజుల ముందే ఆ నౌక ఇక్కడి కంటెయినర్ టెర్మినల్‌కు చేరింది. సీబీఐ అధికారులు మరుసటిరోజే మంగళవారం లాసన్స్‌బే కాలనీలోని సంధ్య ఆక్వా ఆఫీసుకు వెళ్లి కంటెయినర్‌పై అనుమానాలు ఉన్నాయని విచారణకు రావాలని కోరారు. విజిలెన్స్ అధికారులను కూడా తీసుకువెళ్లారు. సంధ్య సంస్థ తరపున వైస్ ప్రెసిడెంట్ ఆర్‌వీఎల్ఎన్ గిరిధర్, ఆయనతో పాటు తోడుగా పూరీ శ్రీనివాస కృష్ణమాచార్య శ్రీకాంత్, కె.భరత్ కుమార్‌లు వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అందరి ముందు కంటెయినర్‌ని తెరిచారు. అందులో ఒక్కోటి 25 కేజీల బరువున్న వేయి సంచులను 20 పాలెట్లలో సర్దారు. ఒక్కో పాలెట్ నుంచి ఒక సంచిని సీబీఐ అధికారులు పరీక్షించారు. వాటిలో మత్తు పదార్థం 'కొకైన్' ఉన్నట్టు పరీక్షల్లో తేలింది.

# కొకైన్ వ్యవహారంపై సిబిఐ విచారణ

- ఊహాగానాలతో వార్తలు రాయవద్దు
- మీడియాను కోరిన నగర పోలీస్ కమిషనర్

**నేటి ఫోకస్ న్యూస్, విశాఖపట్నం-మార్చి22:**

కొకైన్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరుగుతోందని, దీనిపై ఊహాగానాల జోలికి వెళ్లవద్దని విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్నారు. నిజాలు తెలుసుకుని వార్తలు రాయాలని మీడియాను కోరారు. విశాఖలో కొకైన్ కలకలం రేగిన విషయం తెలిసిందే. బ్రెజిల్ నుంచి వచ్చిన ఓ కంటెయినర్‌లో సుమారు 25వేల కిలోల డ్రై ఈస్ట్‌లో కొకైన్ కనిపించడం తీవ్ర సంచలనంగా మారింది. దీనిపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ.. విశాఖలో డ్రగ్స్ పట్టుబడిందని..ఈ ఘటనపై సీబీఐ విచారణ చేపడుతోందన్నారు. విశాఖలో ప్రైవేట్ కంటైనర్ టెర్మినల్ తమ పరిధిలోనిది కాదన్నారు. అనుమానిత మాదక ద్రవ్యాలు కేస్ పూర్తిగా సీబీఐ దర్యాప్తు చేస్తోందని రవిశంకర్ తెలిపారు. కస్టమ్స్ అధికారుల రిక్వెస్ట్ మీద విశాఖ పోలీస్ కమిషనరేట్ నుంచి డాగ్ స్క్వాడ్ బృందాన్ని పంపామన్నారు. తమ వల్ల సోదాలు ఆలస్యం జరిగాయనే వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వాళ్ల టెక్నికాలిటీ కోసం అలా రాశారు తప్పితే ఇందులో వాస్తవం లేదని రవిశంకర్ వెల్లడించారు. అంతే తప్ప వారి సీబీఐ విధి నిర్వహణకు ఏ విధమైన అడ్డూ తమ వల్ల కలగలేదన్నారు. విశాఖలో మాదక ద్రవ్యాల మీద ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఇందులో ఏ రాజకీయపరమైన కోణాలు లేవని.. ఏదైనా నిర్ధారించుకున్న తర్వాతే, మీడియా ప్రచురించాలని కోరుతున్నామని రవిశంకర్ తెలిపారు. కేంద్ర నిఘా సంస్థలు ఉమ్మడిగా 'ఆపరేషన్ గరుడ'లో భాగంగా ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు.. ఈ అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌ను ఛేదించారు. సుమారు 25 వేల కిలోల 'డ్రై ఈస్ట్'తో కలిపి ఉన్న కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. అయితే ఎంతమొత్తంలో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారో తెలియాల్సి ఉంది. బ్రెజిల్‌లోని శాంటోస్ పోర్టు నుంచి షిప్ కంటైనర్‌లో భారీ పరిమాణంలో మాదక ద్రవ్యాలను విశాఖకు తరలిస్తున్నట్టు పసిగట్టిన ఇంటర్‌పోల్.. ఢిల్లీలోని సీబీఐ అధికారులను అప్రమత్తం చేసింది. అక్కడ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఇక్కడి సీబీఐ అధికారులు.. కస్టమ్స్ అధికారుల సహాయంతో మాదక ద్రవ్యాలతో ఈ నెల 16న విశాఖ పోర్టుకు చేరుకున్న కంటైనర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అందులోని సరకును పరిశీలించేందుకు ఈ నెల 19న ఢిల్లీ నుంచి నిపుణులు వచ్చారు. సుమారు 25 వేల కిలోల అంటే ఒక్కొక్కటి 25 కిలోలున్న వెయ్యి బ్యాగులు ఇన్‌యాక్టివ్ డ్రై ఈస్ట్‌తో నార్కోటిక్స్ డ్రగ్స్ ను కలిపినట్టు నిర్ధారించారు. డ్రగ్స్‌తో వచ్చిన కంటైనర్‌ను విశాఖలో ఆక్వా ఎగుమతులు, దిగుమతులు చేపట్టే సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ పేరిట బుక్ చేసినట్టు సీబీఐ అధికారులు తేల్చారు. ఆ కంపెనీ ప్రతినిధులతోపాటు మరికొందరిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదుచేశారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి డ్రగ్స్ ముఠా ప్రమేయం ఉన్నట్టు అనుమానిస్తున్నామని, దర్యాప్తులో మిగిలిన వివరాలను రాబట్టాల్సి ఉందని సీబీఐ అధికారులు తెలిపారు.

## పెళ్లి పీటలెక్కబోతున్న బర్రెలక్క?

- త్వరలో పెళ్లి అంటూ సోషల్ మీడియాలో పోస్ట్

**నేటి ఫోకస్ న్యూస్, నాగర్‌కర్నూల్-మార్చి22:**

బర్రెలక్క.. అలియాస్ ప్రిన్సెస్, అలియాస్ శిరీష.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమె తీసుకున్న ఒక్క నిర్ణయం ఆమెను తెలు గు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ దేశ వ్యాప్తంగా ఫేమస్ అయ్యేలా చేసింది. ఆ ఎన్నికల్లో పోటిచేసి.. దేశ వ్యాప్తంగా యువత దృష్టిని తనవైపునకు తిప్పుకుంది. త్వరలోనే జరుగబోయే ఎంపీ ఎన్నికల్లో నూ పోటీ చేస్తానని.. ప్రకటించింది. ఇదిలావుంటే బర్రెలక్క.. ఇప్పుడు మరో అనౌన్స్‌మెంట్ చేసింది. బర్రెలక్క త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతోంది. ఈ విషయాన్ని ఆమే స్వయంగా సోషల్ మీడి యా వేదికగా ప్రకటించింది. రెండు రోజుల క్రితమే సంబంధం కుదిరిందని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రకటించింది. తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసిన బర్రెలక్క.. 'నిశ్చితా ర్థం కోసం మేకప్ వేసుకుంటున్నాను ఫ్రెండ్. ఎలా ఉందో చెప్పం డి' అంటూ తాను మేకప్ వేసుకుంటున్న వీడియోను ఇన్‌స్టాగ్రమ్‌లో పోస్ట్ చేసింది. అయితే, శిరీష ఎవరిని పెళ్లి చేసుకోబోతోంది.. అత ని పేరు, వివరాలు వెల్లడించలేదు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'హాయ్ ఫ్రెండ్స్.. డిగ్రీ చదువుకున్నా ఉద్యోగం రాలేదని, బర్రెలు కాయాల్సి వస్తోంది' అంటూ ఇన్‌స్టాగ్రమ్‌లో చేసిన ఒక్కపోస్టుతో శిరీష ఎంతో ఫేమస్ అయ్యింది. ఆ పోస్టుతోనే శిరీష కాస్తా బర్రెలక్క అయ్యింది. అలా పాపులర్ అయిన బర్రెలక్క.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసింది. కొల్లాపూర్ నుంచి బర్రెలక్క ఎమ్మెల్యేగా పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో బర్రెలక్కకు ఎంతో మంది సపోర్ట్ చేశారు. మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు, యువతీ యువకులు ఎంతో మంది సపోర్ట్ చేశారు. కానీ, ఆ ఎన్నికల్లో బర్రెలక్కకు పెద్దగా ఓట్లు పడలే దు. అయినప్పటికీ అధైర్య పడకని బర్రెలక్క.. ఎంపీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తానని ప్రకటించింది. ఇంతలోనే తాను పెళ్లి చేసుకోబో తున్నట్లు ప్రకటించి.. అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

## పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణం

**నేటి ఫోకస్ న్యూస్, భూపాలపల్లి-మార్చి22:**

పురుగుల మందుతాగి పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషాదకర సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిట్యాలకు చెందిన భీముని వైష్ణవి (20) బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈఐ సెకండ్ ఇయర్ చదువుతున్నది. కాగా, కళాశాల లెక్చరర్లు సాంబయ్య, మాలతి, నాగరాజుల వేధింపుల కారణంతోనే వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడిందని తండ్రి నరసింహులు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దానంకు హైకోర్టు నోటీసులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆయన ఎన్నికను రద్దు చేయాలంటూ విజయా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపున సుంకర నరేశ్ వాదనలు వినిపించారు. ఎన్నికల్లో ఓటర్లను దానం నాగేందర్ ప్రలోభపెట్టారని కోర్టుకు ఆయన తెలిపారు. డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది.

## కాంగ్రెస్‌లో ముమ్మర చేరికలు

- కండువా కప్పుకున్న హస్తినాపురం కార్పోరేటర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

కాంగ్రెస్‌లోకి వలసతు కొనసాగుతున్నాయి. హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ గాంధీభవన్‌లో జరి గిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ ఈశ్వర మ్మ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఆయుధాలు అప్పగించండి: సిపి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి22:**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్‌డ్ ఆయుధాలను కలిగి ఉన్న వారు సంబంధిత పోలీస్టేషన్‌లలో వాటిని స్వాధీనం చేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆదే శాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసే వరకు కొత్త ఆయుధ లైసెన్స్‌ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆయుధాలను స్వాధీనం చేసుకుంటారు. తిరిగి వాటిని ఎన్నికలు ముగిసాక అప్పగిగస్తారు. ఈ సమయంలో కొత్త లైసెన్సులు జారీ చేయరు.

## పోలీస్ అధికారిపై ఫోక్సో కేసు

- రహస్యంగా విచారిస్తున్న పోలీసులు

**నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-మార్చి22:**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్‌ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు సమాచారం. 2022లో కేయూలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆ అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనం తరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

ఫోకస్ న్యూస్
శనివారం 23, మార్చి 2024




# శరవేగంగా దేవర షూటింగ్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫొటోను పంచుకుంది.

## నటుడిగా ఎంట్రీ ఇస్తున్న
# లోకేశ్ కనగరాజ్..



తమిళ స్టార్ దర్శకుడు అంటే టక్కున గుర్తొచ్చే పేరు లోకేష్ కనగరాజ్. 'మానగరం' సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఇతడు 'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్', 'లియో' సినిమాలతో ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్‌లు అందించాడు. లోకేష్ ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తలైవ 171 ప్రాజెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తలైవా ప్రాజెక్ట్ మొదలు కాకముందే లోకేష్ నటుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ప్రముఖ కోలీవుడ్ హీరోయిన్ శ్రుతిహాసన్ 'ఇనిమెల్' అనే మ్యూజిక్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో నటీనటిలుగా లోకేష్ కనగరాజ్, శ్రుతిహాసన్ నటిస్తున్నారు. ఇక ఈ ఆల్బమ్‌కు సంబంధించిన ప్రోమోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇక ఈ ప్రోమోలో శృతి, లోకేష్‌ల కెమిస్ట్రీ అదుర్స్ అనిపిస్తుంది. అయితే ఈ వీడియో చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇది నిజంగా లోకేశ్ కనగరాజేనా.. అంటూ కామెంట్లు చేస్తున్నారు.




## సైలెంట్‌గా ఓటీటీలోకి
# ఆపరేషన్ వాలంటైన్

హీరో వరుణ్ తేజ్, మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ నటించిన చిత్రం ఆపరేషన్ వాలెంటైన్. వార్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్కు డెడికేట్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 2న గ్రాండ్‌గా విడుదలైంది. కాగా ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోంది. కేవలం 20 రోజుల్లోనే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి డిజిటల్ డెబ్యూ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలోనే దక్షిణాది ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలైన తర్వాత 56 రోజులకు డిజిటల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈ చిత్రంలో నవ్‌దీప్, రుహానీ శర్మ, పరేశ్ పహుజ, శతఫ్ ఫిగర్, సంపత్, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఏరియల్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందో చూడాలి. ఆపరేషన్ వాలెంటైన్ లో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటించగా.. మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీని యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రఫర్, వీఎఫ్ఎక్స్ స్పెషలిస్ట్ శక్తి ప్రతాప్ సింగ్ హడ డైరెక్ట్ చేశాడు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్–రెనాయ్‌సెన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని తెరకెక్కిస్తున్నారు. వరుణ్ తేజ్ ప్రస్తుతం పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ మట్కాలో కూడా చేస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.

## లాజిక్‌లోకి వెళ్లకుండా
# నవ్వుకోవచ్చు..

శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన 'ఓం భీమ్ బుష్' చిత్రం కామెడీ ట్రాక్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీవిష్ణుకి తోడుగా కామెడీ గ్యాంగ్ ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ తోడు కావడం... ప్రచార చిత్రాలూ ఆసక్తిని రేకెత్తించచడంతో సినిమాపై మంచి అంచనాలే నెలకొన్నాయి. లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు బ్యాంగ్ బ్రదర్స్ క్రిష్ (శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి (ప్రియదర్శి), మ్యాడీ రేలంగి (రాహుల్ రామకృష్ణ). వీళ్లు చేసే పనులు భరించలేక తక్కువ సమయంలోనే ముగ్గురికీ డాక్టరేట్లు ఇచ్చి పంపించేస్తాడు కళాశాలలోని ప్రొఫెసర్. దాంతో భైరవపురం చేరుకుంటారు. యూనివర్సిటీ జీవితంలాగే ఆ ఊళ్లో కూడా జల్సాగా బతకాలని నిర్ణయించుకుని సైంటిస్టుల అవతారమెత్తుతారు. ఎ టు జెడ్ సర్వీసెస్ పేరుతో ఓ దుకాణం తెరిచి ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం చూపిస్తామని ప్రచారం చేసుకుంటారు. కానీ ఈ ముగ్గురూ నిజమైన సైంటిస్టులు కాదని, ఊరి జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారనే విషయం బయట పడుతుంది. దాంతో ఊరి సర్పంచ్ ఓ పరీక్ష పెడతాడు. సంపంగి మహల్‌లో ఉన్న నిధిని కనిపెట్టి తీసుకొస్తే నిజమైన సైంటిస్టులని నమ్ముతామని చెబుతాడు. దెయ్యం ఉన్న ఆ మహల్‌లోకి నిధి కోసం వెళ్లాక ఈ బ్యాంగ్ బ్రదర్స్‌కి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇంతకీ ఆ మహల్‌లో ఉన్న సంపంగి దెయ్యం కథేమిటి? అసలు వాళ్లు నిధిని తీసుకొచ్చారా? తదితర విషయాలు తెరకెక్కించారు. నో లాజిక్ ఓన్లీ మేజిక్ అంటూ ఉపశీర్షికలో సూచించినట్టే లాజిక్‌తో సంబంధం లేకుండా కేవలం మేజిక్‌నే నమ్ముకుని తెరకెక్కించిన సినిమా ఇది. 'జాతిరత్నాలు' తరహాలో ముగ్గురు స్నేహితుల క్రేజీ ప్రయాణానికి.. హారర్ కామెడీతో కూడిన ఓ కాన్సెప్ట్‌ని జోడించి కథని అల్లుకున్నాడు దర్శకుడు. దెయ్యాలు, ఆత్మలు అంటేనే ఆ కథల్లో లాజిక్స్‌ని వెదక్కూడదు. దెయ్యం భయపెట్టిందా లేదా అనేది చూడాలంతే. లాజిక్స్ జోలికి వెళ్లకుండా పాత్రలతోపాటే ప్రయాణం చేస్తే మాత్రం బ్యాంగ్ బ్రదర్స్ అక్కడక్కడా కొన్ని నవ్వుల్ని పంచుతారు. సంపంగి దెయ్యం కూడా కొద్దిమేర భయపెట్టి థ్రిల్ చేస్తుంది. స్నేహితులైన బ్యాంగ్ బ్రదర్స్ కళాశాలలోకి చేరి ప్రొఫెసర్‌ని మాటలతో బురిడీ కొట్టించడం నుంచి కథ మొదలవుతుంది. ఆ కథ భైరవపురం చేరుకున్నాక, ఆ తర్వాత ఊళ్లో ఎ టు జెడ్ సర్వీసెస్ మొదలయ్యాక అసలు సిసలు హంగామాకి తెర లేస్తుంది. ముగ్గురూ చేసే క్రేజీ పనులు నవ్విస్తాయి. ద్వితీయార్ధంలో కథంతా కూడా సంపంగి మహల్‌లోనే సాగుతుంది.




# మిస్టర్ బచ్చన్ షూటింగ్ షురూ..

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఆయన నటించిన చిత్రాలేమీ ఊహించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేదు. తాజాగా రాబోయే చిత్రంతో ఎలాగైనా హిట్ అందుకోవాలని కసిగా కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన హరీష్ శంకర్ దర్శకత్వంలో 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ లక్నోలో షురూ అయిందని తెలుస్తోంది. త్వరలోనే రవితేజ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నారు. లక్నోలో కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. అలాగే ఈ షెడ్యూల్‌తో 50 శాతం సినిమా పూర్తి కాబోతుందని తెలుస్తోంది. రవితేజ ఇప్పటికే షూటింగ్ నుంచి విరామం తీసుకొని ఫ్యామిలీ వెకేషన్ కోసం యూఎస్ వెళ్లి తిరిగొచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే రవితేజ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ని అలరించారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. రవితేజ బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని అన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడంతో సినిమాపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'మిస్టర్ బచ్చన్..నామ్ తో సునా హోగా' అని రవితేజ చెప్పిన డైలాగ్‌తో ఈ సినిమా గ్రాండ్‌గా లాంఛ అయింది. రవితేజ కథానుగుణంగా అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా వర్క్ చేస్తున్నారు.

